క్లుప్తంగా

సీఎం కేసీఆర్ అప్రమత్తతతోనే..

సత్తుపల్లి: సీఎం కేసీఆర్ ప్రజాప్రతినిధులు, అధికారులను ముందస్తుగా అప్రమత్తం చేయటం వల్లే రాష్ట్రంలో తుఫాన్ ప్రభావం వల్ల ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించగలిగారని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. శుక్రవారం అసెంబ్లీలో ఆయన మాట్లాడారు. ఏడాది మొత్తంలో కురిసే వానలు కేవలం రెండు, మూడు రోజుల్లోనే కురిశాయన్నారు. విపత్కర పరిస్థితుల్లో అందరు ఐక్యంగా ఉండి ప్రజలను ఆదుకోవాలన్నారు. కేంద్ర వైఖరిని తెలంగాణ సమాజం గమనిస్తుందని, రైతులకు న్యాయం జరిగే విధంగా కేంద్రం పంట భీమాను అమలు చేయాలన్నారు. కేసీఆర్ ప్రభుత్వం ముమ్మాటికి రైతు ప్రభుత్వమేనన్నారు.

వడ్డీ మాఫీ చేయాలి

ఏన్కూరు: రైతుల రుణాలతో పాటుగా వడ్డీ మాఫీ చేయాలని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కొవ్వూరి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2018 వరకు ఉన్న రుణమొత్తాన్ని మాత్రమే మాఫీ చేస్తామనడం సరికాదని ఇప్పటి వరకు ఉన్న వడ్డీని కూడ మాఫీ చేయాలని కోరారు. నాయకులు రమేష్, కృష్ణ, రాందాస్, శశికిరన్ పాల్గొన్నారు.

మోకాళ్లపై నిరసన

ఏన్కూరు: గ్రామపంచాయతీ కార్మికులు సమస్యలు పరిష్కారించాలని కోరుతూ మండల పరిషత్ కార్యాలయం ఎదుట ప్రధాన రహదారిపై శుక్రవారం మోకాళ్లపై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కార్యదర్శి ఏర్పుల రాములు మాట్లాడారు. 30 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించడం లేదన్నారు.

సమాజ సేవలో పాలుపంచుకోవాలి


అన్నదానం చేస్తున్న కోనా వాసవి జగదీష్

మధిర: ప్రతి ఒక్కరూ సమాజ సేవలో పాలు పంచుకోవాలని మధిర రైతు సేవా సహకార సంఘం డైరెక్టర్ కోనా వాసవి జగదీష్ తెలి పారు. యువ పారిశ్రామికవేత్త కోనా శ్రీధర్ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం మధిర పట్టణంలోని శ్రీ విష్ణ్వేశ్వర స్వామి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నిరుపేదలకు అన్నదానం చేయడం అభినందనీయమని తెలిపారు.

'మిషన్' నల్లాలు, పైపులు చోరీ

మధిర: పట్టణంలోని బంజారా కాలనీ హాస్టల్ రోడ్డులో గురువారం రాత్రి పదికి పైగా ఇళ్లలో చోరీ జరిగింది. అయితే, గుర్తుతెలియని వ్యక్తులు కేవలం మిషన్ భగీరథ నల్లాలు, పైపులను మాత్రమే చోరీ చేయడం గమనార్హం. దీంతో శుక్రవారం ఉదయం నల్లాల ద్వారా నీళ్లు పట్టుకోవడంలో ఇబ్బంది ఎదురైందని స్థానికులు తెలిపారు. కాగా, ఘటనపై పోలీసులు స్పందించి నిందితులను కట్టడి చేయాలని సీపీఎం మండల కార్యదర్శి మందా సైదులు కోరారు.

ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇద్దరికి గాయాలు

మధిర: వేగంగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇద్దరికి గాయాలైన సంఘటన మధిర పట్టణంలో శుక్రవారం చోటు చేసుకుంది. హనుమాన్ కాలనీకి చెందిన సాయి అనే మహిళ తన కుమార్తె దీపిక ఇద్దరు స్కూటీపై వెళ్తున్నారు. పీవీఆర్ ఫంక్షన్‌హాల్ సమీపంలోకి రాగానే వెనకనుంచి వేగంగా వచ్చిన ఓ ద్విచక్ర వాహనం వారిని ఢీకొనడంతో సాయి, దీపికలకు గాయాలయ్యాయి. వారిని ఆర్కే ఫౌండేషన్ నిర్వాహకులు దోర్నాల రామకృష్ణ, జ్యోతి మధిర ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

కోర్టు పనులను ప్రారంభించాలి

మధిర: పట్టణంలోకోర్టు పనులను త్వరగా ప్రారంభించాలని మధిర కోర్టు బిల్డింగ్ కమిటీ చైర్మన్ కట్ట పూర్ణచంద్రరావు, మధిర బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బోజడ్ల పుల్లారావు, ఉపాధ్యక్షుడు రవికుమార్‌లు అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం జిల్లా కోర్టులో జిల్లా ప్రధాని న్యాయమూర్తి జగజ్జీవన్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రస్తుతం పశువుల హాస్పిటల్‌లో కోర్టు పనిచేస్తుందని, ఇది కక్షిదారులకు న్యాయవాదులకు ఎంతో అసౌకర్యంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి సానుకూలంగా స్పందించి త్వరితగతిన పనులు ప్రారంభించేందుకు కృషి చేస్తానన్నారు. అనంతరం న్యాయమూర్తిని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు.

బీమా చెక్కు అందజేత

సత్తుపల్లిరూరల్: మండలంలోని తాళ్లమడ గ్రామానికి చెందిన గుడె వరలక్ష్మి ఇటీవల నారోగ్యంతో మృతి చెందింది. దీంతో ఆమె భర్త రాముకి పీఎంజేజేబీవై పథకం ద్వారా మంజూరైన రూ.2 లక్షల బీమా చెక్కును శుక్రవారం ఎస్‌బీఐ బ్రాంచ్ మేనేజర్ బి.వేణు అందించారు.


భారీవర్షాలకు పైనంపల్లి తండాలో నీటమునిగిన పత్తి (ఫైల్)

యాజమాన్య పద్ధతులతోనే.. పంటల సంరక్షణ

- వర్షాలతో దెబ్బతిన్న పత్తి, మొక్కజొన్న, అపరాలు
- వ్యవసాయాధికారుల సూచనలు పాటించాలి

ఏన్కూరు: గత కొన్ని రోజులుగా కురిసిన భారీ వర్షాలతో పత్తి, మొక్కజొన్న, అపరాలు పంటలు దెబ్బతిన్నాయి. జిల్లాలో జూలై మాసంలో సాధారణ వర్షపాతం ఇప్పటివరకు 249.6 మి.మీ ఉండగా, ప్రస్తుతం 445.6 మి.మీ వర్షాపాతం నమోదు అయింది. భారీ వర్షాలతో లోతట్టు ప్రాంతాల్లో వరదనీరు చేరింది. పలుచోట్ల పొలాలు, చేలల్లో ఇసుక మెటలు వేశాయి. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు.

సాగు వివరాలు..

జిల్లాలో ఖరీఫ్‌లో పత్తి 1,71,149 ఎకరాలు, మొక్కజొన్న 924 ఎకరాలు, పెసర 10,145 ఎకరాలు, కింది 211 ఎకరాలు, మినుములు 69 ఎకరాలల్లో రైతులు సాగు చేశారు. భారీ వర్షాలతో లోతట్టు ప్రాంతాల్లోని పంటలన్నీ నిటమునిగాయి. ఈ పంటలను రక్షించుకునేందుకు రైతులు వ్యవసాయాధికారుల సూచనలు పాటించాలి.

నష్టం ఇలా..

ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో వర్షాలు రాకపోవడంతో రైతులు తమ పొల్లాలు వేసిన విత్తనాలు ఎండవేడిమికి కుళ్లిపోయాయి. దీంతో రెండు, మూడు దఫాలుగా విత్తనాలను విత్తారు. అవి మొలకెత్తిన తరువాత ఎడతెరిపి లేని వర్షాలకు ఆ చేలన్నీ నీటమునిగి దెబ్బతిన్నాయి. దెబ్బతిన్న పంటలను కూడా యాజమాన్య పద్దతులతో పంటలు కోలుకుంటాయని వ్యవసాయాధికారులు తెలిపారు.

పత్తిలో పాటించాల్సిన జాగ్రతలు..

- వర్షాలతో పత్తిలో నిలిచిన నీటిని త్వరగా బయటకు పంపించి అంతర కృషి చేయడంతో భూమిలో తేమశాతం తగ్గి మొక్కలు సాధారణ స్థితికి చేరుకుంటాయి.
- పోషకాలు అడుగుభాగానికి వెళ్లకుండా ఎకరానికి 25కేజీల యూరియా, 10కేజీల పోటాష్ ఎరువులను మొక్కకు 5–7 సెం.మీ దూరంలో వేసుకోవాలి.
- నల్లనేలలో అధిక వర్షాలకు అంతరసేద్యం వీలుకాకపోతే 20–25 రోజుల వ్యవధిలో క్విజలోఫాప్ ఇథైల్ 400 మి.మీ మరియు పైరిథియోబాక్ సోడియం 250 మి.మీ ఎకరానికి పిచికారీ చేయడం ద్వారా గడ్డి జాతి మరియు వెడల్పాటి కలుపును నివారించుకోవచ్చు.
- ప్రస్తుతం భూమిలో తేమ ఎక్కువగా ఉండడం వలన వేరుకుళ్ల తెగులు ఆశించే అవకాశమున్నందున కాపర్ ఆక్సిక్లోరైడ్ 3 గ్రాములు లేదా కార్బన్ డాజిమ్ 1 గ్రా॥ లీటరు నీటిని కలిపి మొక్క మొదళ్లతో తడపాలి.


రైతులకు సూచనలు చేస్తున్న వ్యవసాయాధికారులు

- అధిక వర్షాలకు మొక్కలు పోషకాలను త్వరగా భూమి నుంచి గ్రహించలేవు కాబట్టి ఆకుల ద్వారా 5–10గ్రా పోటాషియం నైట్రేట్ లీటరు నీటికి కలిపి మొక్క వయస్సును బట్టి పిచికారీ చేస్తే సాధారణ స్థితికి చేరుకుంటుంది.

మొక్కజొన్నలో..

- మొక్కజొన్న అధిక తేమకు తట్టుకోలేదు కాబట్టి చేనులో నిలిచిన నీటిని సాధ్యమైనంత త్వరగా బయటకు పంపించి అంతర కృషి చేయడం ద్వారా మొక్కలు సాధారణ స్థాయికి చేరుకుంటాయి.
- మొక్కజొన్నకు 25 కిలోల నత్రజని 10కిలోల పోటాష్ ఎరువులను వేసుకోవాలి.
- మోకాలు ఎత్తు దశలో ఉన్న మొక్కజొన్నలో కాండం తొలిచే పురుగు గమనించినట్లయితే కార్బోఫ్యూరాన్ 3జీ గుళికలు ఎకరానికి 3 కిలోలు సుడిలో వేసుకోవాలి
- కత్తెర పురుగు నివారణకు.. క్లోరాంట్రానిలిప్రోల్ 0.4 మి.లీ లేదా ఇమామెక్టిన్ బెంజోయేట్ 0.4 గ్రా॥ లీటరు నీటికి కలిపి మొక్క సుడిలో పిచికారీ చేయాలి.

అపరాలు.. జాగ్రత్తలు..

- పెసర మరియు మినుములో నిలిచిన నీటిని సాధ్యమైనంత త్వరగా బయటకు పంపించాలి.

యాజమాన్య పద్ధతులు పాటించాలి..



భారీవర్షాలకు లోతట్టు ప్రాంతాల్లోని పత్తి, మొక్కజొన్న, అపరాల పంటలు నీట మునిగాయి. నీటి మునిగిన పంటలను కాపాడుకునేందుకు యాజమాన్య పద్దతులు పాటించాలి. లోతట్టు ప్రాంతాల్లోని నీట మునిగిన పంటలలో మొదటి నీటిని తొలగించాలి. ఎక్కువగా చెరువులు, వాగులు ప్రాంతాల్లో పంటలు నీటమునిగాయి. వ్యవసాయాధికారుల సూచనల మేరకు మందులు వాడితే పంటలు సంరక్షించుకోవచ్చు.

– వేల్పుల బాబురావు, ఏడీఏ, వైరా

అమ్మపాలతో ఆరోగ్యం


ఎర్రుపాలెం: రాజులదేవరపాడులో ర్యాలీ నిర్వహిస్తున్న ఏసీడీపీఓ కృష్ణశ్రీ, సిబ్బంది


సత్తుపల్లిరూరల్: కాకర్లపల్లిలో..

ఎర్రుపాలెం/ఏన్కూరు/తల్లాడ/సత్తుపల్లిరూరల్/కల్లూరురూరల్: అమ్మపాలతో చిన్నారులు ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ ఏసీడీపీఓలు జి.కృష్ణశ్రీ, ఎ.కొండమ్మ, రత్తమ్మ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు వెంకటమ్మ, సత్యావతి, సరిత, శశి, రమాదేవి తెలిపారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాలలో భాగంగా శుక్రవారం ఎర్రుపాలెంలోని రాజులదేవరపాడు గ్రామంలో, కల్లూరులోని రఘునాధగూడెంలో, ఏన్కూరు మండలంలో, సత్తుపల్లిలోని కాకర్లపల్లిలో, తల్లాడ మండల కేంద్రంలోని నారయ్య బంజరులో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎర్రుపాలెంలోని రాజులదేవరపాడు గ్రామ పంచాయతీ కార్యాలయంలో గర్భిణులు, బాలింతలకు ఐసీడీఎస్ ఏసీడీపీఓ కృష్ణశ్రీ అవగాహన సదస్సు నిర్వహించారు. సఖినవీడు గ్రామంలో అంగన్‌వాడీ సిబ్బంది తల్లులకు తల్లిపాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తల్లిపాలు బిడ్డలకు వ్యాధి నిరోధక శక్తినిస్తాయని, బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టాలన్నారు. అంగన్‌వాడీల్లో పాలు, గుడ్లు, భోజనం అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు అమరనేని సుశీల, అరుణ, పద్మ, వసుందర, రాధ, సత్యావతి, వెంకటరత్నం, మేరి, కరుణ, పుష్ప, సర్పంచ్‌లు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, యరమల విజయభాస్కర్ రెడ్డి, మాజీ సర్పంచ్ నర్సింహారావు, పుల్లారెడ్డి, ఎంపీటీసీ రామకోటేశ్వరరావు, ఎఎస్‌ఎంలు పద్మావతి, అనిత పాల్గొన్నారు.

దళిత బంధు అమలు చేయాలి


ధర్నా చేస్తున్న బీజేపీ నాయకులు

మధిర/పెనుబల్లి: అర్హులైన దళితులందరికీ దళిత బంధు అమలు చేయాలని బీజేపీ మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు, బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర కార్యదర్శి పెరుమాళ్లపల్లి విజయ రాజు, చిలివేరు సాంబశివరావు డిమాండ్ చేశారు. బీజేపీ దళిత మోర్చా మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మధిర మండల పరిషత్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. స్థానిక అంబేడ్కర్ సెంటర్ నుంచి ర్యాలీగా తరలివచ్చి అక్కడ నిరసన తెలిపారు. అదే విధంగా పెనుబల్లి మండలంలో బీజేపీ మండల అధ్యక్షుడు బొర్రా నరసింహారావు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రతి ఎన్నికల సమయంలో ఆచరణ కానీ హామీలు ఇస్తూ ప్రజలను మోసం చేస్తున్నాడని ఆరోపించారు. దళిత ద్రోహి ముద్ర తొలగిపోవాలంటే వెంటనే దళితులందరికీ దళితబంధు పథకం మంజూరు చేయాలన్నారు. ప్రజా సమస్యలు పరిష్కారం అయ్యే వరకు పోరాటాలు ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ మండల అధ్యక్షుడు పాపట్ల రమేష్, గుండా చంద్రశేఖర్ రెడ్డి, కుంచం కష్ణారావు, కొప్పురావూరి రామయోగేశ్వరరావు, మర్సకట్ల స్వర్ణాకర్, పెరుమాళ్లపల్లి మోహన్‌రావు, దోర్నాల రవీంద్ర, గరిడేపల్లి వేణు, కుక్కల రాము, నెల్సన్ కుమార్, శ్రీకాంత్, సుమంత్, రవిచంద్ర, రమేష్, అరవింద్, జిల్లా సంఘటన మంత్రి విష్ణుకాంత్, జిల్లా కార్యదర్శి మిశ్రా, జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి నాయుడు గోవర్ధన్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు మహేష్, మండల ప్రధాన కార్యదర్శి రాము, ఎస్టీ మోర్చా రమేష్, బూత్ అధ్యక్షుడు పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతను పాటించాలి


మధిర: నిల్వ నీటిని తొలగిస్తున్న కౌన్సిలర్ లక్ష్మి రమేష్

మధిర/చింతకాని/కారేపల్లి: వర్షాకాల సీజన్ దృష్ట్యా గ్రామాల్లో ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని 21వ వార్డు కౌన్సిలర్ యరగ్రుంట లక్ష్మీ రమేష్, కారేపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి బి.సురేష్, గ్రామసర్పంచ్‌లు తెలిపారు. మధిర పట్టణంలోని 21 వార్డులో, చింతకాని, కారేపల్లి మండలంలోని పలు గ్రామాల్లో ఫ్రైడే.. డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ నీటి తొట్లు, కొబ్బరిబోండాలు, రోళ్లు, పాత టైర్లలో నిల్వ ఉన్న వర్షలు నీటిని తొలగించారు. అనంతరం దోమల నివారణ మందును పిచికారీ చేసి బ్లీచింగ్ చల్లారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నీరు వాడకుండా నిల్వ ఉంటే దోమలు వద్ధి చెందుతాయని తెలిపారు. దోమల నివారణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు జర్పుల శాంతి, అన్నమ్మ, ఎఎన్ఎం ఉండం రాధ, గ్రామస్తులు గాయత్రి, నవ్య, స్వరూప, శిరీష, వాణి, నవిత, ఇందు పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ

తల్లాడ తహసీల్దార్‌గా రవికుమార్..

తల్లాడ: తల్లాడ తహసీల్దార్‌గా వి.రవికుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ తహసీల్దార్‌గా పని చేసిన ఆయన బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఈ సందర్భంగా రవికుమార్‌ను పలువురు ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

పెనుబల్లి తహసీల్దార్‌గా రాజేంద్రకుమార్..

పెనుబల్లి : పెనుబల్లి తహసీల్దార్‌గా ఎ.రాజేంద్రకుమార్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఆయన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ల్యాండ్ ఎక్విజేషన్ తహసీల్దార్‌గా పనిచేశారు.

ముదిగొండ తహసీల్దార్‌గా రామారావు..

ముదిగొండ: ముదిగొండ తహసీల్దార్‌గా వై.రామారావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల నుంచి బదిలీపై ఆయన ఇక్కడికి వచ్చారు.

ముదిగొండ ఎంపీడీఓగా అశోక్‌కుమార్..

ముదిగొండ ఎంపీడీఓగా వీడీవీ అశోక్‌కుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎంపీడీఓగా పనిచేస్తున్న శ్రీనివాసరావు బదిలీపై పెనుబల్లి వెళ్లారు.

ఏన్కూరు ఎంపీడీఓగా వేణుమాధవ్..

ఏన్కూరు: ఏన్కూరు ఎంపీడీఓగా బి.వేణుమాధవ్ స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహించిన బయ్యారపు అశోక్ ముదిగొండకు బదిలీపై వెళ్లారు.

పెనుబల్లి ఎంపీడీఓగా శ్రీనివాసరావు..

పెనుబల్లి: పెనుబల్లి ఎంపీడీఓగా డి.శ్రీనివాసరావు శుక్రవారం పదవీ బాధ్యతలు చేపట్టారు.

కాషాయ జెండా ఎగురవేయాలి


తల్లాడ: మాట్లాడుతున్న రామలింగేశ్వరరావు

తల్లాడ/సత్తుపల్లిరూరల్: తెలంగాణా రాష్ట్రంలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాషాయ జెండా ఎగురవేయడం ఖాయమని బీజేపీ ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు అన్నారు. తల్లాడలో శుక్రవారం బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు ఆపతి వెంకటరామారావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో, సత్తుపల్లిలోని బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సత్తుపల్లి నియోజకవర్గం ప్రశాంతతకు నిలయమని.. అటువంటి చోట కాంగ్రెస్ పార్టీ ఘర్షణలు సృష్టించే విధంగా ప్రయత్నిస్తుందన్నారు. బీజేపీ భలోపేతమే లక్ష్యంగా కార్యకర్తలు ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల కార్యదర్శి గాదె కృష్ణారావు, రాయల రమేష్, గొల్లమండల సురేష్, పాలకొల్లు శ్రీను, నాయుడు రాఘవరావు, సుదర్శన్ మిశ్రా, ఆచంటి నాగస్వామి, షేక్ సుభాని, సత్యనారాయణరెడ్డి, కృష్ణస్వామి, సుబ్రహ్మణ్యం, వసంతరావు, యలమర్తి ప్రసాద్, విష్ణు కాంత్ పాల్గొన్నారు.

సుప్రీంకోర్టు తీర్పుపై హర్షం

సత్తుపల్లి/కల్లూరురూరల్: రాహుల్ గాంధీకి సుప్రీంకోర్టు స్టే ఇవ్వటంతో సత్తుపల్లి, కల్లూరులో కాంగ్రెస్ శ్రేణులు శుక్రవారం సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మట్టా క్యాంప్ కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబురాలు నిర్వహించారు. బస్టాండ్ సెంటర్‌లో కొండూరు సుధాకర్ వర్గీయులు బాణా సంచాకాల్చి సంబురాలు చేశారు. కార్యక్రమాలల్లో టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు సంభాని చంద్రశేఖర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కోటూరి మానవతారాయ్, డాక్టర్ మట్టా దయానంద్, రాగమయి, కొండూరు సుధాకర్‌లు, నాయకులు ప్రసాద్, కిరణ్‌కుమార్, సింహం, వంశీ, జనార్దన్ పాల్గొన్నారు.

దివ్యాంగుడికి ట్రైసైకిల్ అందజేత

వైరారూరల్: మండలంలోని తాటిపూడి గ్రామంలో వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో కొణతాలపల్లి సుబ్బారావు సహ కారంతో జింకలగూడెంకు చెందిన షేక్.కరీం దివ్యాంగుడికి సర్పంచ్ భట్టా పెద్దభద్రయ్య చేతుల మీదుగా ట్రైసైకిల్‌ను వితరణగా అందించారు. లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు పెనుగొండ ఉపేందర్, సభ్యులు డాక్టర్ కాపా మురళీకృష్ణ, నంబూరు మధు, వనమా విశ్వేశ్వరరావు, ఉంద్రూ శ్యాంబాబు, లగడపాటి ప్రభాకర్‌రావు, పెరుమాళ్ల కృష్ణామూర్తి, వజినేపల్లి చక్రవర్తి, పంచాయతీ కార్యదర్శి వేణు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

వైరా: మండలంలోని ఖానాపురం గ్రామానికి చెందిన నిరుపేద మహిళ శారమ్మ భర్త ఇటీవల మృతి చెందాడు. ఆమె నలుగురు కూతుళ్లతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతుంది. విషయం తెలుసుకున్న వైరా సుందరయ్యనగర్‌కు చెందిన కోటేరు శివారెడ్డి, మాధవి దంపతులు, వారి మిత్రబృందం రూ.10 వేలు ఆర్థిక సాయం అందించారు. మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు రజిత, రమాకాంత్, శ్రీను, వెంకటేశ్వర్లు, హరిబాబు, కోటేశ్వరశర్మ, కృష్ణ, గోపాలకృష్ణ, నాగభూషణం, కల్యాణి సాహితి పాల్గొన్నారు.

మిత్రుడి కుటుంబానికి..

కల్లూరురూరల్: మండలంలోని వెన్నవెల్లికి చెందిన పొన్నూరు నాగేశ్వరరావు ఇటీవల రైలు ప్రమాదంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న తోటి మిత్రులు నాగేశ్వరావు భార్య ఉమా, కుమారుడు రోహిత్ సాయి పేరుమీద లక్ష ఫిక్స్‌డ్ చేసి వారికి అందించారు. కార్యక్రమంలో మిత్రలు గోపాల్, బజార్, బాలకృష్ణ, గోపిచంద్, చైతన్య పాల్గొన్నారు.

నిత్యావరాలు అందజేత..

సత్తుపల్లిరూరల్: మండలంలోని చిన్నపాకలగూడెం గ్రామానికి చెందిన మెరుగు లక్ష్మి భర్త వాసు ఇటీవల మృతి చెందాడు. వారు నిరుపేద కుటుంబం కావడంతో.. పరిస్థితిని తెలుసుకున్న సుధా కొనకళ్ల ట్రస్ట్ ఫౌండ్, ఆయుర్వేద వైద్యురాలు కొనకళ్ల సుధారాణి శనివారం 50 కేజీల బియ్యం, నెలకు సరిపడా సరుకులు అందించి దాతృత్వాన్ని చాటుకున్నారు.

వ్యాధుల నుంచి పశువులను రక్షించుకోవాలి


నట్టల నివారణ మందు అందిస్తున్న సర్పంచ్ తిరుపతిరావు

బోనకల్ : వ్యాధుల నుంచి పశువులను రక్షించుకోవాలని పశు వైద్యాధికారి అన్వేష్, సర్పంచ్ తిరుపతిరావు అన్నారు. శుక్రవారం మండలంలోని ఆళ్లపాడు గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాధి టీకాల కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆవులు, గేదెలు, దూడలకు అందించే నట్టల నివారణ మందును అదించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గాలికుంటు వ్యాధి లక్షణాలను, వ్యాధివల్ల కలిగే నష్టాలను వివరించారు. కార్యక్రమంలో పశు వైద్యసిబ్బంది గోపాల్ రావు, నాగేంద్రకుమార్, చిన్నయ్య, శ్రీకాంత్, గోపాలమిత్రలు నాగేశ్వరరావు, అశోక్, ప్రవీణ్, త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

పశువులకు టీకాలు..

ముదిగొండ: మండలంలోని వల్లభి, సువర్ణాపురం గ్రామాల్లో పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు, నట్టల నివారణమందు శుక్రవారం వేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు పోట్ల కృష్ణకుమారి, కొట్టె అపర్ణ, రైతుబంధు సమితి మండల కన్వీనర్ వెంకటప్రసాద్, పశుసంవర్ధకశాఖ ఏడీ అరుణ, మండల పశువైద్యాధికారి అశోక్, ఉపసర్పంచ్ తోటధర్మ, రైతులు పాల్గొన్నారు.

సెకండ్ ఏఎన్‌ఎంల ముందస్తు అరెస్ట్


సత్తుపల్లిటౌన్: సెకండ్ ఏఎన్‌ఎంలను అరెస్ట్ చేసిన పోలీసులు

ఏన్కూరు/సత్తుపల్లిటౌన్: అసెంబ్లీ ముట్టడికి తరలి వెళ్తున్న ఏన్కూరు మండలంలోని, సత్తుపల్లి మండలం గంగారం పీహెచ్‌సీ సెకండ్ ఏఎన్‌ఎంలను శుక్రవారం తెల్లవారుజామున పోలీసులు ముందుస్తు అరెస్ట్ చేశారు. కార్యక్రమంలో సెకండ్ ఏఎన్‌ఎంలు మరియమ్మ, సుమతి, కృష్ణవేణి, మంజుల, రమాదేవి, సునీత, శాంతి ప్రియ, లక్ష్మి పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులు..

సత్తుపల్లిరూరల్: రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి యర్రబెల్లి దయాకర్‌రావు ఇంటి ముట్ట డికి వెళ్తున్న సత్తుపల్లి మండల పంచాయతీ కార్మి కులను శుక్రవారం సత్తుపల్లి పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు యోబు, రామకృష్ణ, శంకర్‌రావు, ప్రసాద్, చందు, రహీం, సత్యనారాయణ పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి..

కల్లూరురూరల్: టీచర్ల అక్రమ డిప్యుటేషన్‌ను సత్వరమే రద్దు చేయాలని కోరుతూ టీఎఫ్‌యూటీఎఫ్ నాయకులు శుక్రవారం తహసీల్దార్ బాబ్జిప్రసాద్‌కు వినతిపత్రం అందించారు. ఈ మేరకు వినతిపత్రాలు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, జిల్లా కలెక్టర్, ఖమ్మం డీఈఓ తదితరులకు పంపినట్లు ఆ సంఘ నాయకులు తెలిపారు.

పంట పొలాల్లో చెత్త మేటలు


లక్ష్మీపురం పొలంలో చేరిన చెత్త

వైరారూరల్: ఇటీవల కురిసిన వర్షాలకు మండలంలోని స్టేజీపినపాక హైలెవల్ వంతెన కింద వేసిన వైరా మున్సిపాలిటీ పరిధిలో చెత్త.. వరద నీటి ప్రవాహానికి కొట్టుకోని పోయింది. అయితే వరద పూర్తిగా తగ్గిన తర్వాత నది ఏటి కింద ఉన్న పలు గ్రామాలకు చెందిన రైతుల పొలాల్లో ఖాళీ మద్యం సీసాలు, పలు రకాల వ్యర్థాలు చేరాయి. దీంతో రైతులు చెత్తను తొలగించే పనుల్లో నిమగ్నమయ్యారు. ఇప్పటికే వరదలతో నష్టపోగా చెత్త తొలగింపు భారం పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.

బస్సు సౌకర్యం కల్పించాలి

కొణిజర్ల: మండలంలోని రామనర్సయ్య నగర్‌కు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని పీడీఎస్‌యూ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.మస్తాన్ అన్నారు. పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామానికి చెందిన యూత్ సభ్యులు ఖమ్మం డిపో అసిస్టెంట్ మేనేజర్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామానికి ఉదయం 8గంటలకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరగా.. ఆర్టీసీ అధికారులు స్పందించి హామీ ఇచ్చారు. ఉదయ్‌కిరణ్, కోటేశ్వరరావు, ఖాసీం ఖాన్, నరేష్, కొండలరావు, సాగర్, అజయ్, రవి, చందు, గోపిచంద్, రామారావు, ఉపేందర్ పాల్గొన్నారు.

పోలింగ్‌కేంద్రాల ఏర్పాటుపై సమీక్ష

ఎర్రుపాలెం: అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న క్రమంలో శుక్రవారం తహసీల్‌లో రాజకీయ పార్టీల నాయకులతో డిప్యూటీ తహసీల్దార్ టి.కరుణాకర్‌రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలంలోని గ్రామాల్లో మొత్తం 54 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. పోలింగ్ కేంద్రాల మార్పులు, చేర్పులపై అభిప్రాయాల సేకరించారు. ఈ సమావేశంలో బీఆర్‌ఎస్, కాంగ్రెస్, సీపీఎం జనసేన పార్టీల మండల కమిటీల అధ్యక్షులు పంబి సాంబశివరావు, వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, దివ్వెల వీరయ్య, మిర్యాల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

జామాయిల్ చెట్లు తొలగించాలి

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని జవహర్‌నగర్‌లో రోడ్డు పక్కన గల అటవీశాఖకు చెందిన జామాయిల్ చెట్టు ఏపుగా పెరిగి ప్రమాదకరంగా మారాయి. శుక్రవారం విద్యుత్ తీగలపై జామాయిల్‌చెట్టు పడటంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ఈ సమయంలో రహదారిపై ఎవరూ లేకపోవటంతో ప్రమాదం తప్పింది. జామాయిల్ చెట్లు ఏపుగాపెరిగిడంతో గాలిదుమారం వీచినప్పుడల్లా పడిపోతున్నాయని.. ప్రమాదకరంగా ఉన్న వీటిని అటవీశాఖ అధికారులు తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

వైరారూరల్: మండలంలోని పలు గ్రామాలకు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటలకు వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనున్నట్లు ఏఈ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రీన్‌ఫీల్డ్ హైవే రోడ్డు క్రాసింగ్ లైన్లు మరమ్మతుల నిమిత్తం విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ప్రజలు సహకరించాలని కోరారు.

మణిపూర్ ఘటనను నిరసిస్తూ ర్యాలీ


సత్తుపల్లి ర్యాలీలో ముస్లింలు, నాయకులు

సత్తుపల్లి: మణిపూర్‌లో మహిళలపై జరిగిన సంఘటన సభ్యసమాజం తలదించుకునేలా ఉందని సత్తుపల్లి జామె మసీద్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్, సీపీఎం, సీపీఎం, బీఎస్పీ, ప్రజాపంథా రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ తరహా సంఘటనలు ముక్త కంఠంతో ఖండించాలని విజ్ఞప్తి చేశారు. భవిష్యత్‌లో ఇలాంటి సంఘటనలు జరగకుండా ఖండించాలన్నారు. కార్యక్రమంలో జామె మసీద్ కమిటీ సదర్ ఎండీ ముఖరం హుస్సేన్, ఎస్‌కే.భాషా, ఎండీ.ఫయాజ్ అలీ, మున్సిపల్ వైస్ చైర్మన్ సుజలారాణి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మానవతారాయ్, డీసీసీబీ మాజీ చైర్మన్ విజయబాబు, ఆత్మకమిటీ చైర్మన్ వాసు, డాక్టర్ మట్టా దయానంద్, రాగమయి, కొండూరు సుధాకర్, నారాయణవరపు శ్రీనివాస్, అలవాల కరుణాకర్, కూకలకుంట రవి, ఎండీ గఫార్‌ఖాన్, ఎండీ ఫయాజ్, ఎస్‌కే మౌలాలి పాల్గొన్నారు.

కొవ్వత్తుల ర్యాలీ..


కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

వైరా: మణిపూర్‌లో మహిళలపై జరుగుతున్న సంఘటనలపై శుక్రవారం రాత్రి ఎస్ఎస్‌యూ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం బీజేపీ ప్రభుత్వ విధానాలకు నిరసనగా ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో జిల్లా సెక్రటరీ సయ్యద్ ఆసిఫ్, నాయకులు నాని, గోపి, మున్నా, చంద్రశేఖర్, విజయకుమార్, రామోజీ విలియమ్స్, అనీల్, వంశీ, ప్రేమ్, అన్సర్ తదితరులున్నారు.

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నెంబర్లకు ఉదయం 7-00 గం॥ల నుండి రాత్రి 8-00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే చర్యలు తీసుకోబడును.

కె. ప్రదీప్ కుమార్, ACM - 70132 21824 | రమేష్, ACO - 9059115968
ఖమ్మం ఎన్. ఉపేందర్ - 99591 24151 | ఖమ్మం-1 కె. సురేష్ - 90631 99777
పాలేరు ఎం. రామకృష్ణ - 85220 39990 | మధిర వీరబాబు - 98498 64638
వైరా ఐ. రాందాస్ - 98898 81843 | సత్తుపల్లి జి. బాబు - 79979 58225
టోల్‌ఫ్రీ నెం. : 1800 270 1083

సాక్షి — పాఠక మహాశయులకు విజ్ఞప్తి
Land Line : 08742-282823 / 24

మీరు సాక్షిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ, విదేశీ పర్యటన, స్వదేశాగమనం, అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు, మీ ఆత్మీయులకు శ్రద్ధాంజలి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు, అతి తక్కువ ఖర్చుతో కొండత స్పందన లభించే క్లాసిఫైడ్ యాడ్స్ ఇవ్వదలచినచో మీరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : ఎన్. నాగశేషు, యాడ్స్ మేనేజర్- 99122 20600

ఎన్. శేషయ్య - 99121 99148
ఎన్. జయరాజు - 96528 68642
రవికుమార్ - 99499 27792